తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నారాయణ
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి ఆస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
07 అక్టోబర్ 2025
సంపుటి : 2
సంచిక : 344
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## పరిశ్రమలు పెట్టే వారికి
# అన్నరకాల మద్దతు

- హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం
- రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం
- రూ.9 వేల కోట్లతో ఎలాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటు
- సీఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్,(**తరంగాలు**)
: తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది. రూ. 9 వేల కోట్లతో ఎ÷-లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థను సీఎం అభినందించారు.ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్శిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు.

మిగతా 2లో



# మీరు బకాయిలు పెట్టిన డబ్బులు చెల్లిస్తున్నాం

మిగతా 2లో

- మీరు పనులు వదిలి వెళితే మేం చేస్తున్నాం
- శరవేగంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం
- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,(**తరంగాలు**) మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.
మిస్టర్ హరీష్ రావు.. మీలాగా మాటలు కాదు, చేతల ప్రభుత్వం మాది అని విమర్శించారు. విద్యా, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నాం అని, శంకుస్థాపన స్థాయిలో వదిలి వెల్లిపోయిన



# జూబ్లీహిల్స్‌లో ఓటర్ ఐడి కార్డులు పంపిణీ

ఇసికి ఫిర్యాదు చేసిన ఎంపి రఘునందన్



2లో

## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ..
# కటింగ్ మాస్టర్

- రిబ్బన్ కట్ చేయడం లేదంటే...పథకాలు కట్ చేయడం
- మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఎలా తరలిస్తారు
- సిఎం రేవంత్‌పై ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్,(**తరంగాలు**)
రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సిఎం తీరుపై ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం
లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయ డమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం

మిగతా 2లో

# మోగిన బీహార్ ఎన్నికల నగారా

- రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ
- నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు
నవంబర్ 14న
- కౌంటింగ్..అదేరోజు ఫలితాలు
90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు
- ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు
- ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు






వివరాలు 2లో

# జగన్ హయాంలో కల్తీమద్యంతో ప్రాణాలు హరీ

- జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం ఘటన మరిచారా
- కెజిహెచ్‌లో గిరిజన విద్యార్థులకు హోంమంత్రి పరామర్శ



2లో



# మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ

- వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం
- ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ తీర్పులు చారిత్రాత్మకం
- చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్ కల్యాణ్

బెంగళూరు,(**తరంగాలు**)
సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు.

- మిగతా 2లో పేజిలో

# కార్యరూపం దాల్చేలా పోలవరం పనుల నిర్వహణ

(మొదటి పేజి (తరువాయి)

అంకితం చేసేందుకు ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను ఆహ్వానించినట్లు చెప్పారు. బీహార్ ఎన్నికల తర్వాత ఆయన వస్తానని చెప్పారన్నారు. 7.2లక్షల ఎకరాలకు కొత్తగా నీరు అందించే ప్రాజెక్టు పోలవరం అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 25.03 లక్షల ఎకరాలకు స్థిరీకరణ అందించే ప్రాజెక్టు పోలవరం అన్నారు. 960 మెగావాట్ల విద్యుత్ అందించే ప్రాజెక్టు పోలవరంను గత ప్రభుత్వం హయాంలో అనిశ్చితిలోకి నెట్టివేసింది. కూటమి ప్రభుత్వం లో పోలవరానికి అమితమైన ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఏపి సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ వల్ల పనులు తిరిగి వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఏపి సీఎం నిర్దేశిరచిన 2027 లక్ష్యానికి అనుగుణంగా పనులు జరుగుతున్నాయి. వర్షాకాలంలో కూడా డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. చిత్తశుద్ధి తో పనులు పూర్తి చేస్తున్నాం. చంద్రబాబు ప్రభుత్వం 2019లో కూడా కొనసాగినట్లయితే ఇప్పటికే పోలవరం పనులు పూర్తయ్యేయి. గత ప్రభుత్వ హయాంలో 17 నెలల పాటు పోలవరం పనులు జరగలేదు. డయాఫ్రం వాల్ దెబ్బ తినడానికి గత ప్రభుత్వ తప్పిదాలే కారణం. రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేశారు. కేంద్రం హెచ్చరికలను పట్టించుకోకుండా జగన్ సర్కార్ పోలవరం ప్రాజెక్టును రివర్స్ టెండరింగ్ పేరుతో అడ్డుకుంది. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే మా ప్రభుత్వం చేసిన పనులను ప్రజలు గుర్తించాలి. 900 కోట్ల వ్యయంతో డయాఫ్రం వాల్ నిర్మాణం కొత్తగా చేపట్టాల్సిరావడానికి కారణం జగన్ సర్కార్ నిర్వాకం! గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలని మంత్రి వ్యాఖ్యానించారు.

## ఎంఐఎం మాకు ఫ్రెండ్లీ పార్టీ

హైదరాబాద్,అక్టోబర్ 6 జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం పార్టీ కాంగ్రెస్‌కు ఫ్రెండ్లీ పార్టీ అని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం తమకు పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. జూబ్లీహిల్స్‌లో విజయం తమదే అని పీసీసీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఈరోజు షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 11న ఉప ఎన్నిక పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనున్నట్లు ఈసీ వెల్లడించింది.

మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే. 'రెండు మూడు రోజుల్లో జూబ్లీహిల్స్ అభ్యర్థి పేరు ఖరారవుతుంది. అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితులను బట్టి మిత్రపక్షాలకు టికెట్లు ఇస్తాం. సీపీఎం, సీపీఐ, జనసమితి అభ్యర్థులకు టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది. డిసెంబర్ నెలాఖరు వరకు కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తాం. బీసీ రిజర్వేషన్‌పై మేం పడే తపన ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుంది. అక్టోబర్ నెలాఖరులో కామారెడ్డి సభ ఉంటుంది' అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చెప్పారు.

## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ... కటింగ్ మాస్టర్

రేవంత్.. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరంకి నీళ్లు ఎలా తీసుకువెళు న్నాడని ప్రశ్నించారు. కేసీఆర్ చెమటోడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళు న్నారా? అని మండిపడ్డారు. తలకిందులుగా తప్పస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ఇక ప్రజలు నమ్మరు అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు హరీష్ రావు సవాల్ విసిరారు. వడ్లకో నీతి, గోధుమలకో నీతా అని అడిగే దమ్ముందా? బీజేపీ ఎంపీలకు అని అడిగారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని.. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు, పూరా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చు. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుంది. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుంది. రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తుంది. పోలీసులు మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్కులో రాసుకుంటాం. మా ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతాం. కేసీఆర్ వచ్చాకే మార్కెట్ కమిటీల్లో బీసీలకు అవకాశం ఇచ్చాం' అని హరీష్ రావు చెప్పారు.త్వరలో సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అని జనాలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రామిసరి నోట్, బాండ్ పేపర్లకు విలువ లేకుండా చేసింది.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## జూబ్లీహిల్స్‌లో ఓటర్ ఐడి కార్డులు పంపిణీ

హైదరాబాద్,అక్టోబర్ 6 ఎన్నికల కమిషన్‌కు ఎంపీ రఘునందన్ రావు ఫిర్యాదు చేశారు. ఓటర్ కార్డులను కాంగ్రెస్ నేతలు పంపిణీ చేయడంపై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు ఓటర్ ఐడీ కార్డులు పంచిపెట్టే దుకాణం పెట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ చేతుల్లోకి రావాల్సిన ఓటర్ కార్డులు.. కాంగ్రెస్ నేతల చేతుల్లోకి ఎలా వెళ్లాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. బహిరంగంగా ఓటర్ కార్డులను పంచుతుంటే ఎన్నికల కమిషన్, ఉఊఓఅ కమిషనర్లు ఎందుకు మాట్లాడటం లేదని ఎంపీ రఘునందన్ నిలదీశారు. 'నవీన్ యాదవ్‌కు ఓటర్ ఐడీ కార్డులు ఎవరిచ్చారు, ఉఊఓఅ కమిషనర్ ఇచ్చారా..? ఎన్నికల కమిషన్ ఇచ్చిందా..?' అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పరిశ్రమలు పెట్టే వారికి అన్నరకాల మద్దతు

(మొదటి పేజి (తరువాయి)



తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలిలిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్షరింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎలిలిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలిలిల్లీ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎంతో పాటు ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలిలిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలిలిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎలిలిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎలిలిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా డయాబెటిస్, ఒబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలిలిల్లీ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయి.హైదరాబాద్ లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్ధతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.

# మీరు బకాయిలు పెట్టిన డబ్బులు చెల్లిస్తున్నాం

(మొదటి పేజి (తరువాయి)



హాస్పిటల్స్ ఈ 21 నెలల్లో వేగంగా నిర్మిస్తున్నాం అని అన్నారు. మీ ప్రభుత్వం 40 వేల కోట్ల బకాయి పెట్టిపోతే.. తాము చెల్లిస్తున్నాంఅని మండిపడ్డారు. నిత్యం మా ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నాను అని, రేయింబవళ్లు పనులు వేగంగా జరుగుతున్నాయని కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. 'సనత్ నగర్ టిమ్స్ అక్టోబర్ 31కి ప్రారంభిస్తామని ఇప్పటికే చెప్పాం. అల్వాల్ హాస్పిటల్ వద్ద 1000 మంది ఒకే షిఫ్టులో పని చేస్తున్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తాం. ఎల్బీనగర్ వచ్చే జూన్ నాటికి అందుబాటులోకి తెస్తాం. నిమ్స్ హాస్పిటల్ 2 వేల కోట్లతో నిర్మిస్తున్నాం, వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. వరంగల్ హాస్పిటల్ ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి తెస్తాం. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి రాజకీయం కోసం పొలిటికల్ విజిట్స్ చేశారు. ప్రజల మేలు కోసం మేము చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం' అని హరీష్ రావును ఉద్దేశించి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నూతన భవనంను మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 'సుమారు 8 కోట్ల వ్యయంతో కార్పోరేట్ స్థాయి హంగులతో ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నిర్మించాం. త్వరలో డిజిటల్ క్లాస్‌తో పాటు ఏసీ రూంలు ఏర్పాటు చేయనున్నాం. ఈ పాఠశాల తెలుగు రాష్టాల్లో్రకెల్లా బెస్ట్ మోడల్ స్కూల్‌గా నిలవనుంది. విద్యకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచంతో పోటీ పడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు, మా క్యాబినెట్ అంతా కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని నిర్ణయించాం. 20 వేల కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో ఈ అధునాతన రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నాం.

నల్గొండలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్లాబ్ లెవల్ వరకు వచ్చింది. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలను ఇంత చక్కగా నిర్మించేందుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, జిల్లా కలెక్టర్ హరి చందన, ఆర్ అండ్ బీ అధికారులు, నిర్మాణ సంస్థకు నా శుభాకాంక్షలు.

# మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ



సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భగా పవన్ మాట్లాడుతూ.. .పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పు కొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గొపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు.

# మోగిన బీహార్ ఎన్నికల నగారా

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్‌ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు ఎస్‌ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజ ేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజ లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు.

## జగన్ హయాంలో కల్తీమద్యంతో ప్రాణాలు హారీ

విశాఖపట్నం,అక్టోబర్ 6
జగన్ హయాంలో కల్తీ మద్యంతో ఎంతోమంది ప్రాణాలను తీశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యంతో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. ప్రజల ఆరోగ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేదని ధ్వజమెత్తారు. గత జగన్ ప్రభుత్వంలో ఇద్దరు గిరిజనులు డిప్యూటీ సీఎంలు అయ్యారని... కానీ కనీసం ఒక్కసారైనా ఆశ్రమ పాఠశాలలను సందర్శించారా..? అని ప్రశ్నించారు. కానీ ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. సోమవారం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మన్యం జిల్లా గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులను అనిత పరామర్శించారు.

## ఎంపీటీసీ బరిలో యువజన కాంగ్రెస్ నాయకుడు తీగల నాగరాజ్



జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 6,(తరంగాలు): మండలంలోని సాగరం గ్రామం నుండి ఎంపీటీసీ బరిలో పోటీ చేయబోతున్న తెలంగాణ యువజన కాంగ్రెస్ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తీగల నాగరాజ్ మాట్లాడుతూ 2012 నుంచి యువజన కాంగ్రెస్‌లో చురుకుగా పని చేస్తూ, రాహుల్ గాంధీ ఆశయాలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మి ప్రజల సేవలో కొనసాగుతున్నాను. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువత ముందుకు రావాలి. రాజకీయాల్లో ఆశల కోసం కాదు, సేవా ధృక్పథంతో యువత చేరాలి. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలనే ఉద్దేశ్యంతోనే సాగరం ఎంపీటీసీ బరిలోకి వచ్చాను.అలాగే గ్రామ అభివృద్ధి, యువత సాధికారత, పారదర్శక పాలన కోసం కృషి చేస్తానని చెప్పారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంసన్నారకం ధాన్యానికి

# బోనస్ బోగసేనా ?



తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షు లు రాపర్తి సోమయ్య

జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 6,(తరంగాలు):జనగామ జిల్లాలో రైతుల వద్ద కొనుగోలు చేసిన సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్ నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు.

సోమవారం మండల కేంద్రంలో రైతు సంఘం మండల నాయకుల సమావేశం నల్ల తీగల శ్రీను అధ్యక్షతన జరిగింది.సోమయ్య మాట్లాడుతూ

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులు పండించే దొడ్డు, సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ వాస్తవానికి కేవలం సన్నరకం ధాన్యానికే బోనస్ ప్రకటించి, దానిని కూడా ఇప్పటి వరకు పూర్తిగా విడుదల చేయలేదని విమర్శించారు.జనగాం జిల్లాలో 5715 మంది రైతుల వద్ద నుండి సుమారు 2,54,716 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయబడిందని, దానికి సంబంధించిన రూ.12 కోట్ల బోనస్ ఇప్పటికీ పెండింగ్‌లో ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు రైతులకు "బోగస్"గా మారుతున్నాయని అన్నారు.ప్రభుత్వం రైతులను నమ్మకద్రోహం చేయడం ఆపి, వెంటనే బోనస్ నిధులను జమ చేయాలని, అలాగే అన్ని రకాల పంటలకు బోనస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు

# ఆర్థిక ఇబ్బందులతో రైతు ఉరివేసుకుని ఆత్మహత్య





కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 06, తరంగాలు: ఆర్థిక ఇబ్బందులతో రైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం శివారు పీక్ల తండకి చెందిన గుగులోత్ భాస్కర్ (37) తండ్రి బాలాజీ వృత్తిరీత్యా వ్యవసాయం అతడికి ఇద్దరు కుమారులు అజయ్, చరణ్ భార్య సరిత ఉన్నారు. అతనకి సర్వే నెంబర్ 150/93 లో 03 ఎకరాల 14 గుంటలు భూమి కలదు. గ్రామంలో ఇతర కొంత భూమిని కౌలు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. మూడుసార్లు ఎంజాయ్మెంట్ సర్వే చేసిన రైతుకు పట్టాదార్ పాస్ పుస్తకాలు లేనందున వ్యవసాయం కొరకు పెట్టుబడికి , ఇద్దరు పిల్లల చదువులకు ఆర్థికపరంగా తీవ్ర ఇబ్బందులు పడడంతో మనస్థాపానికి గురై మద్యం సేవిస్తూ కుటుంబంలో గొడవపడి మృతి చెందాడని అన్నారు.ఈ మేరకు స్థానికులు మాట్లాడుతూ తనకు ఉన్నటువంటి వ్యవసాయ భూమికి పట్టాదార్ పాస్ పుస్తకం ఉంటే నేడు అతడు బతికి ఉండేవాడని ప్రభుత్వాలు మారిన మా భూ సమస్య పరిష్కరించడం లేదని నేడు రైతు మృతి చెందడానికి కారణం ప్రభుత్వమేనని పట్టాదార్ పాస్ పుస్తకాలు లేకనే తనకి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై మృతి చెందాడని పలువురు తెలిపారు.మృతుడి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసుదర్యాప్తు చేసినట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సన్నాహక సమావేశం

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,



మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 06,తరంగాలు:25-26, ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ కోసం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఐకెపి, గిరిజన కార్పొరేషన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, తదితర సంస్థల ద్వారా సుమారు (237) కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, అందుకోసం జిల్లా స్థాయి దాన్యం కొనుగోళ్ల కేంద్రాల కమిటీ ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వారా స్వీకరించి కేంద్రాలకు వచ్చే దాన్యం పూర్తి వివరాలు కొనుగోలు రవాణా,తదితర, ప్యాడి క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, మ్యాచ్చుర్స్, మిషన్లు, తదితర అంశాలపై క్షేత్రస్థాయి అధికారులందరికీ శిక్షణ తరగతులు నిర్వహించాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు.కేంద్రాలలో గన్ని సంచులు, అవసరానికి అనుగుణంగా ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు,

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపే విధంగా ప్రణాళిక ప్రకారం లారీలను, హమాలీలను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లకు సంబంధించి దాన్యం డబ్బుల ను రైతుల ఖాతాలలో వెంటనే జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డి.ఎస్.ఓ ప్రేమ్ కుమార్, డిఏఓ విజయనిర్మల, డిఎం సివిల్ సప్లై క్రిష్ణవేణి, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, ఎల్డిఎం, ఆర్డీవో సాయిచరణ్, దేవ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఎంబీబీఎస్ సీట్ సాధించిన లోకేష్ కు అండగా నిలిచిన మాస్ సంస్థ.

- **నీరుపేద విద్యార్థి కి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేత.**
- **మాస్ సంస్థ ప్రతినిధులు డా. అలువాల విజయ్ కుమార్.**

తొర్రూర్ అక్టోబర్ 6 తరంగాలు

సమాజంలో నెలకొన్నఅసమానతలను తొలగించడమే కాకుండా పేద మధ్యతరగతి కుటుంబాలలో మాదిగ విద్య కుసుమాలకు వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాలలో ఎంబీబీఎస్ మంచిర్యాల మెడికల్ కాలేజీలో సీట్ సాధించిన తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు యాకయ్య కుమారుడు ధర్మారపు లోకేష్ నీరుపేద కుటుంబం కావడంతో మహా అది సేవ సమితి (మాస్) సంస్థ అండగా నిలిచింది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగలేకపోవడం తండ్రి యాకయ్య డయాలసీస్ పేషెంట్ తల్లి మైబూబా వ్యవసాయ కులీ కావడంతో తన ఉన్నతవిద్యకు ఆటంకం కలుగుతుందని భావించి మాస్ సంస్థ చేస్తున్న నీరుపేద మాదిగ విద్యార్థుల ఉన్నతచదువులకై అందిస్తున్న ప్రోత్సాహక సహాయ సహకారాలను తెలుసుకొని నాకు ఆర్థిక సహాయం చేయగలరని సంప్రదించగా స్థానిక మాస్ సభ్యులా ద్వారా పూర్తిస్థాయి విచారణ అనంతరం వారికి ఈ రోజు సంస్థ సలహా మండలి తుది నిర్ణయం వారి ఆదేశాల మేరకు మాస్ సభ్యులు డా. అలువాల విజయ్ కుమార్ ఆద్వర్యంలో ధర్మారపు లోకేష్ కు కాలేజీ హాస్టల్ ఫీజు కోసం రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సంస్థ నీరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకై ఆసక్తి ఉండి, ఫీజులు పెండింగులు, సర్టిఫికెట్లు తీసుకోలేని వారికి ఆర్థిక పరిస్థితిని విచారణ రిపోర్ట్ ఆధారంగా



సహాయం చేయడం జరుగుతుంది. సంస్థ సభ్యులు రాయిశెట్టి యాకే%శీ%దర్, యూనివర్సిటీ పీజీ కాలేజీ అధ్యపకులు డా. ధర్మారపు నాగయ్య, మాజీ ఉపసర్పంచ్ లు ధర్మారపు మహేందర్, ధర్మారపు వెంకయ్య, మంగళపెల్లి చంటి తదితరులు పాల్గొన్నారు. సంప్రదించాలకునే వారు ఈ మొబైల్ నెంబర్ కి 9010730380, 9959697682 ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డా. సినపెల్లి విజయ్ కుమార్ ని సంప్రదించవచ్చు అని వారు తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి ఎమ్మెల్యే జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు





కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి అక్టోబర్. 06, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధి జ్యోతిరావు పూలే సెంటర్లో సోమవారం కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మానుకోట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదిన వేడుకలలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మనసున్న ఎమ్మెల్యే మురళి నాయక్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడు దివ్య ఆశీస్సులు ఉండాలని గ్రామాల అభివృద్ధి గేయంగా పనిచేస్తున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే మురళి నాయక్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,మాజీ ఎంపిటిసి బాలు నాయక్,మాజీ ఉపసర్పంచ్ వెంకన్న,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు,పోలేపల్లి వెంకట్ రెడ్డి,కొండ సురేష్,నేరేటి కొమరయ్య,శంకర్,రాము,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి,బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజోద్దీన్,మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు రషీద్ ఖాన్,మాజీ ఉప్పసర్పంచ్ రఫీ,గుల్లేపెల్లి రాజేష్, రామచంద్రు,చెడుపెల్లి ఎలందేర్, బోడ విక్కి,ఆగే చిన్న వెంకన్న, నలగుర్తి ఉప్పలయ్య, కోమాకుల రమేష్, జలంపల్లి శ్రీనివాస్, బానోత్ నరేష్,ఆంగోత్ బాల,హనుమ, బానోత్ బాలు, తరాల సుధాకర్,మాజీ సర్పంచ్ దాసు,ఎండీ నవాజ్ అహ్మద్,సామల నరసయ్య,శ్రీను,అరుణ్,మహేష్, వేం అజిత్ రెడ్డి,సురేష్,ఎండీ సమీర్,హరి కృష్ణ,అభి, పాల ముకేష్,ఎండీ రఫీ, యుగేందర్,కనుకుల రాంబాబు,భాష,బాధ్య, రామ్ రెడ్డి,కొల్లూరు శ్రీనివాస్, జాటోత్ నవీన్, కోతి కొమరయ్య,కలిపాక వెంకన్న,కార్యకర్తలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో అందజేత



కల్వకుర్తి,అక్టోబర్ 6, తరంగాలు ప్రతినిధి: కల్వకుర్తి మండలంలోని బెక్కర గ్రామం భాషామోని చిన్న జంగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.విషయాన్ని బెక్కర గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.సాయం పొందిన కుటుంబం ఉప్పల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, బిఆర్ఎస్వి అధ్యక్షుడు దారమోని గణేష్, తాజా మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వరయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి,బాలస్వామి,సాయిబాబు, బాలరాజు,మల్లేష్,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2లో ఎంపికైన సంధ్య కు ఘనంగా సన్మానం గంగపుత్రులు



మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 06, తరంగాలు:
మహబూబాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన డోలి వెంకటేశ్వర్లు పద్మ దంపతుల ద్వితీయ కుమార్తె సంధ్య గ్రూప్ టూ లో ఉత్తీర్ణత సాధించినందుకు గాను మానుకోట గంగపుత్ర సభ్యులందరూ, ఆమెను ఘనంగా సత్కరించారు, గతంలో సంధ్య గ్రూప్ ఫోర్ లో ఉద్యోగం పొంది ప్రస్తుతం మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్నారు .తర్వాత నిర్వహించిన గ్రూప్ 2 ఎగ్జామ్ లో మంచి ర్యాంకు సాధించింది దీంతో ఆ కుటుంబ సభ్యులు గంగపుత్ర సంఘ సభ్యులు ఆమెను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేశబోయిన రాధాకృష్ణ, డోలి శేఖర్ ,దేశ బోయిన శ్రీకాంత్, పొక్కుల శ్రీనివాస్, డోలి సాంబయ్య, పోక్కుల సంతోష్ గుడి బోయిన వెంకటేశ్వర్లు, నాగుల శ్రీధర్, మైస వెంకటేశ్వర్లు ,నాగుల శివ, గోధుమల గోపికృష్ణ ,గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన వసతి గృహాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- వసతి గృహాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బందిని ఏర్పాటు చేయాలి
- తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్



ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 6,తరంగాలు:గిరిజన వసతి గృహాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని ఐటీడీఏ డిడిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో గిరిజన వరుసతి గృహాలలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఈ మధ్యకాలంలో సిబ్బంది స్ట్రైక్ చేస్తున్న క్రమంలో విద్యార్థులకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి కాబట్టి అలాంటి ఇబ్బందులు విద్యార్థులకు కలగకుండా సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించి ఆశ్రమ పాఠశాలలో మరియు వసతి గృహాలకు పనిచేసే సిబ్బంది వెంటనే విధులలో చేరే విధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ తరపున ఐటీడీఏ డిడి అశోక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బుయ్యన వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే 60వ పుట్టినరోజు వేడుకలు

మహబూబాబాద్, ప్రతినిధి అక్టోబర్. 06, తరంగాలు:మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ 60వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు మురళి నాయక్ క్యాంప్ ఆఫీస్ నందు యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఉదయం ప్రారంభమైన ఈ రక్తదాన శిబిరంలో యువత, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ రక్తదాన శిబిరంలో సుమారు 60 మంది పాల్గొని రక్తదానం చేశారు. జన్మదినం అంటే కేవలం వేడుక కాదు, సమాజానికి ఉపయోగపడే రోజుగా మార్చుకోవాలి అనే ఎమ్మెల్యే మురళీ నాయక్ సిద్ధాంతం మేరకు పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం నిర్వహించారు.రక్తదానానికి ముందుకు వచ్చిన యువతకు ఫోన్ లో ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మదన్ లోయ, జిల్లా పార్టీ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, జిల్లా పార్టీ, మండల పార్టీ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం 3 వేల మందికి అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదన్ లోయ, పద్మం ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ ఎమ్మెల్యే ముల్లి నాయక్ 60వ జన్మదిన సందర్భంగా ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకి, నియోజకవర్గ



ప్రజలకి రుణపడి ఉంటాం. 3 వేలకు పైగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభిమానులు అన్నదానంలో పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు. ఇక ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మేము ప్రజల మనసులం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవారం ప్రకాష్ రెడ్డి, రమేష్ చందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, జన్నారెడ్డి వెంకటేశ్వర్లు, బానోత్ పవన్ కళ్యాణ్, నీరుటి లక్ష్మీనారాయణ, పోతరాజు రాజు, మిట్ట కంటి రాంరెడ్డి, చిట్టే వెంకన్న, ఖలీల్ పాషా, రమేష్, బోడ రవి, బెల్లంకొండ శ్రీనివాస్, నర్సింగ శ్రీనివాస్, గునిగంటి కమలాకర్, బండి వెంకన్న, సుదర్శన చారి, ఏ రఘు, భూక్య శ్రీనివాస్, జిలుగుల



భాస్కర్, చంటి, సాయి, శ్రీను, స్వర్ణలత, విజయలక్ష్మి, లక్ష్మి, తేజ, రాంపల్లి నవీన్, గొల్లపల్లి మహేందర్, మధు, కాంగ్రెస్ పార్టీ ద
అభిమానులు, మానుకోట నియోజకవర్గ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# దళితుడిని సీఎం చేస్తానన్న కాపలాకుక్క ఫామ్ హౌస్ లో పడుకుంది

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 06,తరంగాలు :దళితుడిని సీఎం చేస్తానన్న కాపలాకుక్క ఫామ్ హౌస్ లో పడుకుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం హన్మకొండ డిసిసి భవన్ నందు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి బీఆర్ఎస్ కా డొఖా కార్డ్ ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ॰ల్లుగాడేమో మా నాన్న నదులకు నడక నేర్పిండని చెబుతున్నాడు.ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి విద్యార్థులను మోసం చేసిన కుటుంబం కల్వకుంట్ల కుటుంబం అని అన్నారు.
నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి హామీని నెరవేర్చుకోలేదు కానీ ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.మమ్మల్ని చార్ సౌ బీస్ అంటుండు...వాళ్ల ఇంటిలోనే డెకాయిట్లు ఉన్నారన్నారు.లిక్కర్ స్కాంతో అడ్డంగా దొరికిన దొంగలు కల్వకుంట్ల దొంగలు అని,టిల్లు ఆస్ట్రేలియాలో వెయ్యి ఎకరాలు కొన్నాడని సమా





చారం త్వరలోనే చిట్టా అంతా బయటికి తీస్తామని అన్నారు.అందుకే మేము కూడా నేడు బీఆర్ఎస్ కా ఢోఖా బాజ్ కార్డు విడుదల చేశామన్నారు.దీన్ని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం చేయాలి విజ్ఞప్తి చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల వాళ్లకు బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 6,తరంగాలు : బాధిత కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని ఆరేపల్లె గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ కమలాపురం రాధ భాయ్ అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం వారి నివాసానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వెళ్లి రాధ భాయ్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.
అనంతరం అదే గ్రామానికి చెందిన వరంగల్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అంజత్ పాష అనారోగ్యానికి గురై ఇంట్లో విశ్రాంతి



పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి అతన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుద్దే పెద్దన్న, కార్పొరేటర్ జన్ను శీభరాణి - అనిల్ కుమార్,



మండల పార్టీ అధ్యక్షుడు జన్ను సుధాకర్, జన్ను అరుణకర్, బిజిలి సంపత్, పొన్నాల రఘు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొక్కరకొండ అఖిల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందగట్ల వివేకానంద, గోపాల్, భవానీ, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటి కలెక్టర్ రాకేష్ కు ఘన సన్మానం



వర్ధన్నపేట ప్రతినిధి,అక్టోబర్ 06, తరంగాలు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ -1 ఫలితాలలో డిప్యూటి కలెక్టర్గా సెలెక్ట్ అయిన రాయపర్తి మండలం బంధనపల్లి గ్రామానికి చెందిన దళిత జాతి ముద్దుబిడ్డ ఇల్లందుల రాకేష్ ను సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో మాస్ (మహాఆది సేవ సమితి) సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇటీవల నిర్మల్ జిల్లా డిప్యూటి కలెక్టర్ గా ఇల్లందుల రాకేష్ నియమించబడిన సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి రాగా వరంగల్ డిసిహెచ్ఓ డాక్టర్ రాంమూర్తి, మాస్ సభ్యులు డాక్టర్ అలువాల విజయ్ కుమార్, సీనపల్లి విక్రమ్ కుమార్, కొండేటి మధు, కొండేటి భాస్కర్, మేడ సుదర్శన్ లు డిప్యూటి కలెక్టర్ రాకేష్ ను శాలువా, పూలబోకేతో ఘనంగా సన్మాంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జాతిలో జన్మించి కడు పేదరికం పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి గ్రూప్ -1 ఫలితాలలో డిప్యూటి కలెక్టర్ గా ఎంపిక కావడం చాల గర్వంగా ఉందని వారు అన్నారు. అతి త్వరలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహాఆది సేవ సమితి చేస్తున్న యజ్ఞాన్ని పరిచయం చేసి డిప్యూటి కలెక్టర్ రాకేష్ ను మాస్ లోకి ఆహ్వానించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మార్నేని







వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 6,తరంగాలు : ఐనవోలు మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన బరిగెల కోడి కుమారస్వామి,బెజ్జం అనసూయ,బరిగెల పురుషోత్తంల కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు మరియు డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పరామర్శించి, మనోధైర్యం కల్పించారు.వీరి వెంట స్థానిక పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ హౌస్ ఆఫ్ ఎన్ ఫ్యాషన్ డిజైనర్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 06,తరంగాలు :వరంగల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరగంటి మోహన్ కుమార్తె హన్మకొండ ఎస్బిహెచ్ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ హౌస్ ఆఫ్ ఎన్ ఫ్యాషన్ డిజైనర్ షాప్ ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా యాజమాన్యం వారిని ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.అనంతరం షాప్ యాజమాన్యం తమ తరపున ఎమ్మెల్యే నాగరాజు ను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రావు నర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు
సమ్మెట్ట మహేందర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, మహేందర్ గౌడ్, పోలేపల్లి శంకర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తో పాటు వారి కుటుంబ సభ్యులు, ఫ్యాషన్ డిజైనర్స్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి బాకీ అనే పదం ఎత్తే అర్హత లేదు

- మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది బిఆర్ఎస్
- గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అన్యాయం చేసింది
- రైతుబంధు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది
- బీఆర్ఎస్ చేస్తుంది బాకీ కార్డ్ కాదు డోకా కార్డ్
- కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 06,తరంగాలు : మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ పార్టీకి బాకీ అనే పదం ఎత్తే అర్హత లేదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విమర్శించారు. సోమవారం హనుమకొండలోని డిసిసి భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ బాకీ కార్డు ప్రచారం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుందని మండిపడ్డారు. బీఆర్ ఎస్ పాలనలో 7 లక్షల కోట్ల అప్పులు చేసింది మీరు కాదా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఆ అప్పులకు వడ్డీలు కడుతూనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి కి బీఆర్ఎస్ మద్దతు ఇవ్వకుండా బిజెపి కొమ్ము కాసిందని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అన్యాయం చేసిందన్నారు. యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ లను నియమించకుండా విద్యార్థులకు అన్యాయం చేసిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్నారు, ఇంటికో ఉద్యోగం ఇలా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. రైతుబంధు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. 40 లక్షల మంది పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా బాకీ పడ్డది భారత రాష్ట్ర సమితి కాదా అని నిలదీశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అక్రమాలను సరి చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ, సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణంతో పాటు యువతకు 59 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఈ స్థాయిలో ప్రజా సంక్షేమానికి కృషి చేసిన రాష్ట్రం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు.
బీఆర్ఎస్ చేస్తుంది బాకీ కార్డ్ కాదు అని అది డోకా కార్డు అని విమర్శించారు. ఈ డోకా కార్డు ద్వారా ప్రజలకు ఆధారాలతో సహా నిజాలు తెలియజేస్తామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు రానున్న రోజుల్లో అండగా నిలవాలని ఎంపీ డా. కడియం కావ్య కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్ర తినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నోడల్ అధికారులకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 6, తరంగాలు: స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరిగేలా నోడల్ అధికారులు ప్రణాళిక బద్ధంగా తగిన చర్యలు తీసుకోవాలని,నోడల్ అధికారులకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసిఎంపిటిసి, జెడ్పిటిసి,సర్పంచ్ ఎన్నికల నిమిత్తం జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తున్న నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎన్నికల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అన్నారు. ఓటర్ల జాబితా ప్రదర్శన, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, బ్యాలెట్ బాక్స్ ల ఏర్పాటు, సిబ్బంది నియామకం, రూట్ల వారిగా రవాణా, వ్యయ పరిశీలన, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోలింగ్ సామాగ్రి సరఫరా వంటి అంశాల్లో ప్రణాళిక బద్ధంగా ముందస్తు గా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.
ఎన్నికల ప్రవర్తన నియమావళి ను ఖచ్చితంగా అమలు అయ్యేలా చూడాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖతో సమన్వయంగా పని చేయాలని సూచించారు.కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, సంబంధిత నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 06,తరంగాలు: స్థానిక సంస్థల ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతునట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.
సోమవారం హనుమకొండ లోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వరంగల్,హనుమకొండ, జనగామ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరీష్, రిజ్వాన్ బాషా షేక్, డిసిపిలు, ఏసీపిలు, జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు,
చెక్ పోస్టుల ఏర్పాటు, బందోబస్తు, స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై పోలీస్ కమిషనర్, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీసీపీలు, జిల్లా పంచాయతీ అధికారులు, జడ్పీ సీఈవోలు, ఆర్డీవోలు, ఏసీపిలతో సమీక్షించారు.

## కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పనులు వేగవంతం చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 6,తరంగాలు:
కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పనులు వేగవంతం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.
వరంగల్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , డి ఎఫ్ ఓ అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి పాల్గొనికాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్ లో గ్రీన్ కవరింగ్, ఆర్ ఓ బి పనులు, కూడా లేఅవుట్, డ్రైనేజీ,ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ తదితర పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ మాస్టర్ ప్లాన్ ఆమోదించి అత్యాధునిక సదుపాయాలతో పార్కును అభివృద్ధి చేయుటకు ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు , కాంట్రాక్టర్లను ఆదేశించడం జరిగిందని అన్నారు. రోడ్ల, ఇందిరమ్మ ఇల్లు ర్మాణం,మౌలిక సదుపాయాల అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, హౌసింగ్ లేఅవుట్, స్కూల్ బిల్డింగ్స్, గ్రామపంచాయతీ, వెటర్నరీ ఆసుపత్రి, పబ్లిక్ హెల్త్ సెంటర్,వాటర్ సప్లై,పవర్ సప్లయ్,పనులు వేగవంతంగా చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో 12 వేల ప్లాంటేషన్ 15 రోజుల్లో పూర్తి చేయాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో
ఇండస్ట్రియల్ జోనల్ మేనేషర్ స్వామి, కూడా చీప్ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి , ట్రాన్స్ కో ఎస్ .ఇ, ఇరిగేషన్ ఎస్. ఇ., ఇ ఇ., ఎన్పీడీసీఎల్ ఎస్ ఇ.గౌతంరెడ్డి, మిషన్ భగీరథ ఈ మాణిక్యరావు,ఆర్ అండ్ బి డి ఇ దేవిక, గీసుకొండ తహసిల్దార్ రియాజుద్దీన్, సంగెం తహసిల్దార్ రాజకుమార్, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసినటిడబ్ల్యూజెఫ్ జిల్లా కమిటీ బృందం



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 06, తరంగాలు: వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ బృందం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి కలెక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ తరపున జిల్లా అధ్యక్షులు పోడేటి అశోక్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు,ఈర్ల సురేందర్,జోగుల కుమారస్వామి,జాతీయ కౌన్సిల్ సభ్యులు అనంతుల రమేష్,జిల్లా ఉప అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,కొమ్ము రాజు,సంయుక్త కార్యదర్శి గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి,నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ కుంటమల్ల అరవింద్,దోనాల రమేష్, తోకల శ్రీనివాస్ రెడ్డి,రౌతు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## భారత్ -పాకిస్థాన్ మ్యాచ్?లో
# వింతైన సంఘటనలు

2025 మహిళల ప్రపంచ కప్‌లో ఆదివారం పాకిస్థాన్?తో జరిగిన మ్యాచ్?లో భారత్? ఘన విజయం సాధించింది. సాధారణంగా ఇండో– పాక్ మ్యాచ్ అంటేనే కాంట్రవర్సీలు ఉంటాయి. తాజాగా మహిళల మ్యాచ్?లోనూ ఇలాంటి సంఘటనలే జరిగాయి. ఈసారి భారత్– పాక్ మ్యాచ్?లో ఒకటి,రెండు కాదు నాలుగు వింత సంఘటనలు జరిగాయి. 2025 ఆసియా కప్‌లో పాక్? ఆటగాళ్లతో భారత పురుషుల జట్టు కరచాలనం చేయలేదు. అదే విధానాన్ని భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఫాలో అయ్యింది. టాస్ సమయంలో పాక్? కెప్టెన్ ఫాతిమా సనాతో కరచాలనం చేయలేదు. కనీసం ఒకరినొకరు చూసుకోలేదు.టాస్ సమయంలో ఇంకో అనూహ్యమైన సంఘటన జరిగింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కాయిన్?ను గాల్లోకి విసిరినప్పుడు, పాక్? కెప్టెన్ ఫాతిమా టెయిల్స్ అని కాల్ ఇచ్చింది. అయితే, మ్యాచ్ రిఫరీ షాండ్రే ఫ్రిట్జ్ మాత్రం ఆమె హెడ్స్ అన్నట్లుగా చెప్పింది. టాస్ కూడా అనుకూలంగా రావడంతో ఫాతిమా అక్కడ జరిగిన పొరపాటును చెప్పే ప్రయత్నం చేయలేదు.ఈ మ్యాచ్‌లో మైదానం పురగులతో నిండిపోయింది. దీని వల్ల ఆటకు అంతరాయం ఏర్పడింది. దాదాపు పావుగంట మ్యాచ్? ఆగిపోయింది. సిబ్బంది వచ్చి పిచికారి కొట్టి పురుగులను వెళ్లగొట్టారు. ఆ తర్వాత మ్యాచ్ ప్రారంభం అయ్యింది.మ్యాచ్‌లో పాక్? బ్యాటర్ మునిబా అలీ రనౌట్ వివాదాస్పదం అయ్యింది. పాక్ ఇన్నింగ్స్‌లో నాలుగో ఓవర్ చివరి బంతికి మునీబ్ అలీని థర్డ్ అంపైర్ రనౌట్‌గా ప్రకటించాడు. నిజానికి, క్రాంతి గౌర్ వేసిన బంతి మునీబా ప్యాడ్‌ను తాకి గల్లీలోకి ఎగిరింది. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న దీప్తి శర్మ బంతిని తీసుకొని స్టంప్స్‌పైకి విసిరింది.

# టీ20లో విధ్వంసం సృష్టించిన ఉర్విల్ పటేల్



కేవలం 28 బంతుల్లోనే సెంచరీ సాధించి టీ20 క్రికెట్‌లో ఒక ఉత్కంఠభరితమైన భారత బ్యాట్స్‌మన్ సంచలనం సృష్టించాడు. భూకంపం వచ్చినట్లుగా ఈ భారత బ్యాట్స్‌మన్ క్రికెట్ మైదానంలో విధ్వంసం సృష్టించాడు. ఈ ప్రమాదకరమైన బ్యాట్స్‌మన్ బ్యాటింగ్ తో ప్రత్యర్థి జట్టు బౌలర్లు చేతులు ఎత్తేశారు. ఈ భారత బ్యాట్స్‌మన్ తన చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో సిక్సర్ల వర్షం కురిపించి సత్తా చాటాడు.భారత 26 ఏళ్ల తుఫాన్ బ్యాట్స్‌మన్ ఉర్విల్ పటేల్ టీ20 క్రికెట్‌లో ఈ మైలురాయిని సాధించాడు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ (%ూహీూ%) 2024-25 సీజన్‌లో గుజరాత్ తరపున ఆడిన ఉర్విల్ పటేల్, నవంబర్ 27, 2024న త్రిపురతో జరిగిన టీ20 మ్యాచ్‌లో 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మొత్తం టీ20 క్రికెట్‌లో ఇది ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన సెంచరీ ఇదే కావడం గనమార్హం. ఉర్విల్ పటేల్ 28 బంతుల్లో సెంచరీ సాధించి 35 బంతుల్లో 113 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.ఉర్విల్ పటేల్ 322.85 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ 12 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టాడు. ఈ రికార్డుతో, ఐపీఎల్‌లో 30 బంతుల్లో సెంచరీ చేసిన క్రిస్ గేల్ రికార్డును ఉర్విల్ పటేల్ అధిగమించాడు. ఇండోర్‌లో జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో, త్రిపుర ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 155/8 పరుగులు చేసింది. త్రిపుర గుజరాత్‌కు విజయానికి 156 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. దీనికి సమాధానంగా, గుజరాత్ 10.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 156 పరుగులు చేసి 58 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.కొన్ని రోజుల తర్వాత, భారత బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ ఉర్విల్ పటేల్ ఘనతను పునరావృతం చేశాడు. ఉర్విల్ పటేల్ ఘనత తర్వాత, శర్మ డిసెంబర్ 5, 2024న సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీ 2024 టోర్నమెంట్‌లో మేఘాలయపై 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో శర్మ 29 బంతుల్లో 106 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. ఈ కాలంలో అతని స్ట్రైక్ రేట్ 365.51గా నిలిచింది.సాహిల్ చౌహాన్ ప్రస్తుతం టీ20 క్రికెట్, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు.



# సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ పై టీమిండియా కన్ను
## టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు!

బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం! వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌లో శుభారంభం చేసిన భారత్.. ఆఖరి పోరుకు సిద్ధమైంది. శుక్రవారం నుంచి ఢిల్లీ వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది. ఏకపక్షంగా సాగిన తొలి టెస్ట్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన భారత్.. ఇన్నింగ్స్ 140 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్‌కు వెస్టిండీస్ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. మరోవైపు వెస్టిండీస్ బౌలర్లను భారత బ్యాటర్లు చితక్కొట్టారు. ఆఖరి టెస్ట్‌లోనూ ఇదే జోరును కొనసాగించి సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది.అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలోని వన్డే సిరీస్‌కు ఎంపికైన ప్రసిధ్ కృష్ణకు గేమ్ టైమ్ ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకోనున్నారు. ఒకవేళ సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వాలనుకుంటే బుమ్రా జట్టులో కొనసాగుతాడు. వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీసిన బుమ్రా.. రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు సాధించలేకపోయాడు.మరోవైపు ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ క్రికెట్ స్టేడియం స్పిన్‌కు అనుకూలంగా ఉండనుంది. ఈ క్రమంలోనే టీమిండియా ఎక్స్‌ట్రా స్పిన్ ఆల్‌రౌండర్‌తో బరిలోకి దిగనుంది. పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి స్థానంలో అక్షర్ పటేల్ బరిలోకి దిగే అవకాశం ఉంది. తొలి టెస్ట్‌లో నితీష్ కుమార్ రెడ్డి కొన్ని ఓవర్లు బౌలింగ్ చేసినా వికెట్ దక్కలేదు. అయితే అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. తొలి టెస్ట్‌లో విఫలమైన సాయి సుదర్శన్‌ను తప్పించి దేవదత్ పడిక్కల్‌కు అవకాశం కల్పించే ఛాన్స్ ఉంది. అయితే ఒకే ఇన్నింగ్స్ వైఫల్యానికి సాయి సుదర్శన్‌ను పక్కనపెడుతారా? అంటే అవుననే కచ్చితంగా చెప్పలేం. మిగతా కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు.

# విరాట్-రోహిత్‌కు బీసీసీఐ అల్టిమేటం!



## వరల్డ్ కప్ 2027లో చోటు కోసం షరతులు!

భారత క్రికెట్‌లో పెద్ద మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మొదట కెప్టెన్సీ బాధ్యతను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు, ఇప్పుడు %దీజజ×% జట్టులోని ఇద్దరు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విషయంలో కఠినంగా వ్యవహరించింది. ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, 2027 ప్రపంచ కప్ ఎంపికలో వారిని చేర్చుకోబోమని బోర్డు స్పష్టం చేసింది. ప్రధాన సెలెక్టర్ అజిత్ అగార్కర్ అక్టోబర్ 5న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎంపిక ప్రక్రియ ఇప్పుడు పూర్తిగా ప్రదర్శన ఆధారంగా ఉంటుందని అన్నారు. “అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడాలని మేము ఆటగాళ్లకు స్పష్టంగా చెప్పాము. ఈ నియమం అందరికీ వర్తిస్తుంది” అని ఆయన అన్నారు.విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్లు ఇప్పుడు ఎంపికకు ముఖ్యమైన ఆధారాలుగా మారతాయని అగార్కర్ తెలిపారు. అంటే పేరు లేదా అనుభవం మాత్రమే కాదు, మైదానంలో ఇటీవలి ప్రదర్శన కూడా ఆటగాళ్ల స్థానాన్ని నిర్ణయిస్తుంది.గత కొన్ని సంవత్సరాలుగా విరాట్, రోహిత్ తరచుగా విశ్రాంతి లేదా విరామం తీసుకుంటూ కనిపించారు. ఈ సమయంలో వారు దేశవాళీ టోర్నమెంట్ల నుంచి దూరంగా ఉన్నారు, అయితే యువ ఆటగాళ్ళు అక్కడ తమ స్థానాన్ని సంపాదించడానికి కష్టపడ్డారు, కానీ ఇప్పుడు %దీజజ×% ఏ ఆటగాడైనా, ఎంత పెద్ద పేరున్న ఆటగాడైనా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండకూడదని స్పష్టం చేసింది.ప్రపంచ కప్ 2027లో ఆడాలంటే ఇప్పుడు విరాట్, రోహిత్ మళ్లీ తమ ఆటతో తాము నిరూపించుకోవాలి. ఇద్దరు ఆటగాళ్లు ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో మాత్రమే చురుకుగా ఉన్నారు, ఎందుకంటే వారు ఇప్పటికే టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. కాబట్టి వారి పూర్తి దృష్టి పరిమిత ఓవర్లపై ఉంటుంది,




# దూసుకెళ్తున్న అరట్టై యాప్..
## 75 లక్షల డౌన్‌లోడ్స్..



ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది ఉపయోగించే మెసేజింగ్ యాప్ వాట్సాప్. మెటా ఆధ్వర్యంలోని మెసేజింగ్ యాప్ వాట్సాప్‌నకు అంతర్జాతీయవ్యాప్తంగా ఆదరణ ఉంది. మనదేశంలో కూడా అత్యధికులు వాట్సాప్‌నే వినియోగిస్తుంటారు.ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది ఉపయోగించే మెసేజింగ్ యాప్ వాట్సాప్. మెటా ఆధ్వర్యంలోని మెసేజింగ్ యాప్ వాట్సాప్‌నకు అంతర్జాతీయవ్యాప్తంగా ఆదరణ ఉంది. మనదేశంలో కూడా అత్యధికులు వాట్సాప్‌నే వినియోగిస్తుంటారు. అయితే దేశీయ ఐటీ సంస్థ జోహో తాజాగా అభివృద్ధి చేసిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ అరట్టై. స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన అరట్టైనుఉపయోగించాల్సిందిగా పలువురు కేంద్ర మంత్రులు, సెలబ్రిటీలు, కంపెనీల సీఈవోలు ప్రచారం చేస్తున్నారు.

ఈ ప్రచారం ప్రభావం వల్ల అరట్టై దూసుకెళ్లిపోతోంది. గత శుక్రవారానికి ఈ యాప్‌ను 75 లక్షల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు.

ఒక దేశీయ యాప్ ఇంత వేగంగా ఈ స్థాయి ఆదరణ పొందడం ఇటీవలి కాలంలో ఇదే మొదటిసారి. జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు ఈ యాప్‌నకు సంబంధించిన గణాంకాలను తాజాగా వెల్లడించారు. ఈ నెల 3వ తేదీ నాటికి ఈ యాప్‌ను 75 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. గూగుల్ ప్లేస్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లో ఈ యాప్‌కు విశేష ఆదరణ లభిస్తోందిఅరట్టై అంటే తమిళంలో సరదాగా మాట్లాడుకోవడం అని అర్థం. ఆ తమిళ పదాన్ని ఈ యాప్‌నకు పెట్టారు  వాట్సాప్‌నకు పోటీగా తీసుకొచ్చిన ఈ యాప్‌నకు కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, పియూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా తదితరులు మద్దతు ప్రకటించారు. వాట్సాప్‌తో పాటు పలు సామాజిక మాధ్యమాల ద్వారా అరట్టైకు సంబంధించిన లింక్‌లు విస్తృతంగా సర్క్యులేట్ అవుతున్నాయి.



## పండుగల సమయంలో పెరుగుతున్న విమాన ఛార్జీలకు బ్రేక్ పడనుందా..

దసరా పూర్తైంది. ఇప్పుడు దీపావళి, కార్తీకమాసం, క్రిస్మస్ పండుగల సీజన్ వచ్చేస్తుంది. పండుగల టైంలో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా విమాన టికెట్ ధరలు పెరుగుతున్నాయి. దీంతో పలువురు ప్రయాణికులు దీనిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దీనిని అధిగమించేందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ రంగంలోకి దిగింది.దసరా ముగిసింది. ఇప్పుడు దీపావళి, కార్తీకమాసం, క్రిస్మస్ వంటి పండుగల హంగామా మొదలవుతోంది. ఈ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణాలు చేసేందుకు ప్రజలు ఉత్సాహంగా ఉండటం సహజం. కానీ పండుగల సీజన్ వచ్చినప్పుడల్లా విమాన టికెట్ల ధరలు పెరుగుతుంటాయి. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి. అధిక ధరలతో పలువురు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో డీజీసీఏ పండుగల రద్దీని దృష్టిలో పెట్టుకుని, టికెట్ ధరలను నియంత్రించాలని సివిల్ ఏవియేషన్ మంత్రిత్వ శాఖ డీజీసీఏకి ఆదేశించింది. ఎయిర్‌లైన్స్‌తో చర్చించి, అవసరమైన చోట ఎక్కువ ఫ్లైట్లను నడిపించాలని సూచనలు ఇచ్చింది.



## ఎలాన్ మస్క్ దెబ్బ..

నెట్‌ఫ్లిక్స్‌ను బాయ్‌కాట్ చేయాలన్న ఎలాన్ మస్క్ పిలుపుతో సంస్థపై భారీ ప్రభావం పడింది. నెట్‌ఫ్లిక్స్ మార్కెట్ విలువ ఏకంగా 15 బిలియన్ డాలర్ల మేర తగ్గింది. కేవలం రోజున్నర వ్యవధిలో కంపెనీ షేర్ల ధర 4.3 శాతం మేర తగ్గిపోయింది. ఏప్రిల్ తరువాత ఈ స్థాయిలో షేరు ధర పడిపోవడం ఇదే తొలిసారిబాయ్‌కాట్ పిలుపు వెనుక.. పిల్లల భద్రత కోసం నెట్‌ఫ్లిక్స్‌ను బాయ్‌కాట్ చేయాలని మస్క్ పిలుపునిచ్చారు. నెట్‌ఫ్లిక్స్‌లో డెడ్ ఎండ్ పారానార్మల్ పార్క్ అనే షోపై ఆగ్రహంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. షోలో ఓ టీనేజర్‌ను ట్రాన్స్‌జెండర్‌గా చూపించడంపై మస్క్ అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను ఇప్పటికే తన సబ్‌స్క్రిప్షన్‌ను రద్దు చేసుకున్నట్టు తెలిపారు. పిల్లల కోసం నెట్‌ఫ్లిక్స్‌ను బాయ్‌కాట్ చేయాలని అన్నారు. దీంతో, నెట్టింట క్యాన్సిల్ నెట్‌ఫ్లిక్స్ ట్రెండ్ మొదలైంది. జనాలు తమ సబ్‌స్క్రిప్షన్‌ను రద్దు చేసుకున్నామంటూ స్క్రీన్ షాట్స్‌ను పోస్టు చేశారు. దీంతో, స్వల్ప వ్యవధిలోనే సంస్థ షేరు విలువ ఏకంగా 2 శాతం మేర పతనమైంది. వాస్తవానికి ఈ షో 2023లోనే నిలిచిపోయింది.

## వంటల్లో వేసే మసాలా దినుసు ఇది..



మనం మసాలా వంటకాలను చేసినప్పుడు అనేక రకాల పదార్థాలను ఉపయోగిస్తుంటాం. మసాలా వంటకాల్లో మసాలా పదార్థాలను విరివిగా వేస్తుంటాం. వాటిల్లో అనాస పువ్వు కూడా ఒకటి. దీన్నే స్టార్ అనిస్ ఫ్లవర్ అని కూడా పిలుస్తారు. దీన్ని వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. స్టార్ అనిస్‌ను చైనా, వియత్నాం తదితర దేశాలకు చెందిన వారు కూడా ఉపయోగిస్తుంటారు. దీన్ని వారు సంప్రదాయ వైద్య విధానంలో ఔషధంగా వాడుతారు. మన దేశ సంప్రదాయ వైద్య విధానం అయిన ఆయుర్వేద ప్రకారం కూడా అనాస పువ్వు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో అనేక బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనల్ని పలు రోగాల నుంచి రక్షిస్తాయి. ఇన్‌ఫెక్షన్లు నయం అయ్యేలా చేస్తాయి.

**ఇన్‌ఫెక్షన్లకు చెక్..**

అనాస పువ్వులో షికిమిక్ యాసిడ్ ఉంటుంది. ఇది అద్భుతమైన యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. ఫ్లూ తగ్గేందుకు వాడే ఔషధాల తయారీలో దీన్ని ఉపయోగిస్తారు. అనాస పువ్వును ఫార్మా కంపెనీలు కూడా ఉపయోగిస్తున్నాయి. ఇందులో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. అనెథోల్ అనే ఫ్లేవనాయిడ్ ఈ పువ్వులో ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో సహాయం చేస్తుంది. అనాస పువ్వులో లినలూల్, క్వర్సెటిన్, గాలిక్ యాసిడ్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**జీర్ణ సమస్యలకు..**

అనాస పువ్వును జీర్ణ సమస్యలను తగ్గించే ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఇందులో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలను తగ్గిస్తుంది. భోజనం చేసిన తరువాత ఈ పువ్వును తీసుకుంటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. ఈ పువ్వులో ఉండే అనెథోల్ అనే సమ్మేళనం పిండి పదార్థాల మెటబాలిజంను మెరుగు పరుస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి అనాస పువ్వు ఎంతో మేలు చేస్తుందని సైంటిస్టులు తమ పరిశోధనల్లో తేల్చారు. ఈ పువ్వులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక ఇవి గుండె కణాలను ఆక్సీకరణ ఒత్తిడికి గురికాకుండా రక్షిస్తాయి. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె పోటు వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది.

# క్యాష్ ఆన్ డెలివరీకి అదనపు రుసుము ఎందుకు..




ప్రస్తుత రోజుల్లో అనేక మంది కూడా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నారు. కానీ క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్ ఎంచుకుంటే అదనంగా ఛార్జీలు పడటం గురించి మీకు తెలుసా. దీని గురించి ఓ వ్యక్తి సోషల్ మీడియాలో తెలుపగా, కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంది.
ప్రస్తుత రోజుల్లో చాలా మంది ఆన్‌లైన్ షాపింగ్‌కు అలవాటు పడిపోయారు. అయితే క్యాష్ ఆన్ డెలివరీ  విషయంలో అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఓ వినియోగదారుడు సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. దీనిపై అనేక మంది స్పందించగా, ఈ విషయాన్ని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ సీరియస్‌గా తీసుకుంది.
ఛార్జీలను డార్క్ ప్యాటర్న్ గా పేర్కొంటూ, ఇది వినియోగదారులను తప్పుదోవ పట్టించే ప్రవర్తన అని స్పష్టం చేసింది. దీనిపై విచారణ ప్రారంభమైందని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. వినియోగదారుల హక్కులు అణిచివేయబడకుండా ఉండేందుకు ప్రభుత్వం మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోందని తెలిపింది.

**డార్క్ ప్యాటర్న్ అంటే..**

వెబ్‌సైట్లలో మనకు తెలియకుండా, గమనించకుండా ఫీజులు వేయడం లేదా మోసపూరితమైన డిజైన్‌లు రూపొందించి వినియోగదారులను తప్పుదోవ పట్టించడాన్ని డార్క్ ప్యాటర్న్ అంటారు. యూజర్లకు వారి అసలైన వాటిని నుంచి దూరం చేయడం, అకారణంగా అధిక ఛార్జీలు వసూలు చేయడం ఈ పద్ధతిలో భాగం. ఈ క్రమంలో ప్రస్తుతం క్యాష్ ఆన్ డెలివరీపై అదనపు ఛార్జీలను వసూలు చేయడం కూడా డార్క్ ప్యాటర్న్ అని నిపుణులు చెబుతున్నారు

## ప్రయాణాల్లో వాంతులు అవకుండా ఉండాలంటే..



ప్రయాణాల్లో వాంతులు అవడం (మోషన్ సిక్‌నెస్) అనేది సాధారణంగా చాలా మంది ఎదుర్కొనే సమస్యే. మహిళలు, చిన్నారులతోపాటు కొందరు పురుషుల్లోనూ ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. కొందరికి కారు అంటే పడదు. మరికొందరు బస్సుల్లో ప్రయాణిస్తే వాంతులు చేసుకుటారు. ఇంకా కొందరు విమాన ప్రయాణాల్లోనూ ఈ సమస్యను ఎదుర్కొంటుంటారు. వాంతికి వచ్చినట్లు ఉండడం, వికారంగా అనిపించడం, తల తిరగడం, పొట్టలో అసౌకర్యంగా ఉండడం ఇవన్నీ మోషన్ సిక్‌నెస్ లక్షణాలు. కొందరికి ఈ సమస్య దానంతట అదే తగ్గిపోతుంది. కానీ కొందరికి జీవితాంతం అలాగే ఉంటుంది. ఇక కొందరికి ఒక వయస్సు వచ్చే వరకు సమస్య లేకున్నా తరువాత మొదలవుతుంది. ఇది ఎందుకు వస్తుంది, దీని వెనుక కారణాలు ఏమిటి..? అనే విషయాన్ని కూడా ఇప్పటికీ స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. అయితే కొన్ని జాగ్రత్తలను, చిట్కాలను పాటిస్తే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.

**ఈ జాగ్రత్తలను పాటించండి..**

కారులో ప్రయాణం చేసేవారు అయితే వాంతి రావొద్దంటే వీలైనంత వరకు ముందు సీట్లలో కూర్చునే ప్రయత్నం చేయాలి. వెనుక సీట్లలో అయితే కిటికీ పక్కన కూర్చోవాలి. బస్సులో కూర్చున్నా ఇదే రూల్‌ను పాటించాలి. విమానాలు, షిప్పుల్లో ప్రయాణించేవారు కూడా కిటికీల పక్కన కూర్చుంటే మంచిది. కిటికీ నుంచి బయటకు చూస్తే ఏదైనా ఒక ప్రదేశం లేదా వస్తువుపైనే ధ్యాస పెట్టాలి. దృష్టిని మాటి మాటికీ మరల్చకూడదు. ప్రయాణాలు చేసేటప్పుడు వీలైనంత వరకు చదవడం మానేయాలి. ఎలక్ట్రానిక్ వస్తువులను చూడకూడదు. ఉపయోగించకూడదు. బయటి వైపు కదులుతున్న వస్తువులు లేదా వాహనాలను, మనుషులను చూడకూడదు. కిటికీ పక్కన ఉంటే అప్పుడప్పుడు బయటి నుంచి వచ్చే తాజా గాలిని పీలుస్తుండాలి. ప్రయాణాల్లో ఉన్నవారు వాంతులు కావొద్దు అనుకుంటే విశ్రాంతి తీసుకుంటే మంచిది. కళ్లు మూసుకుని ధ్యానం చేయాలి.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper


# చాలాకాలం తరవాత మళ్లీ తెర మీదకు సమంత



మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.

# నాగశౌర్య కొత్త సినిమా బ్యాడ్ బాయ్ కార్తీక్

## టీజర్ విడుదల చేసిన మేకర్స్




నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ ను రిలీజ్ చేసారు. భార్గీ ÷ట్స్, రొటీన్ డైలాగ్స్ తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్ తో ఏదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది. ఈ సినిమాలో సీనియర్ నటుడు సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మరియు శ్రీదేవి విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా తమిల్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు.

# క్రికెటర్ సచిన్‌తో ప్రయాణం




జీవితంలో మరవలేని అనుభూతి: తమన్ ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ మరోసారి వార్తల్లో నిలిచారు. సంగీతంతో ప్రేక్షకుల మనసు దోచుకుంటూనే, సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌తో పాటు వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ అభిమానులను ఎప్పటికప్పుడు అలరిస్తూ ఉంటారు. తాజాగా తమన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ఓ పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఇందులో ఆయన తనకు తారసపడిన అరుదైన క్షణాన్ని అభిమానులతో పంచుకున్నారు. డల్లాస్ నుండి దుబాయ్‌కు వెళ్తున్న సమయంలో తనతో కలిసి ప్రయాణించిన క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ గురించి ట్వీట్ చేస్తూ, ఆయనతో దిగిన ఫోటోను పోస్ట్ చేశారు. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గారితో డల్లాస్ నుంచి దుబాయ్ వరకు ప్రయాణించడం గొప్ప అనుభవం. ప్రయాణ సమయంలో మేమిద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాం.ఇది నా జీవితంలోని గొప్ప క్షణం. త్వరలోనే ఆయనతో కలిసి పని చేసే అవకాశం రావొచ్చు' అంటూ తమన్ పేర్కొన్నారు.తమన్ చివరిగా 'త్వరలో కలిసి పని చేయొచ్చు' అనే వ్యాఖ్య నెటిజన్లలో ఆసక్తిని రేపుతోంది. దీనిపై సోషల్ మీడియాలో వివిధ ఊహాగానాలు వెలువడుతున్నాయి. 'సచిన్ సినిమాల్లో నటించనున్నారా?, తమన్ సచిన్ బయోపిక్‌కి సంగీతం అందించనున్నారా?, లేదా ఇద్దరూ ఏదైనా క్రికెట్ ప్రాజెక్ట్ కోసం కలవబోతున్నారా? అని అభిమానులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తమన్ కేవలం సంగీత దర్శకుడిగానే కాకుండా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో తెలుగు వారియర్స్ తరఫున క్రికెట్ ఆడుతూ తన బాటింగ్ టాలెంట్‌ను చూపించారు. చాలా మ్యాచుల్లో తన ఆటతో జట్టుకు విజయాన్ని అందించారు. ఇప్పుడు ఆయన బ్యాటింగ్ గురించి సచిన్ కూడా మాట్లాడటం తమన్‌కు మరింత గర్వకారణంగా మారింది. ఇటీవలే పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రానికి సంగీతం అందించి మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మార్చిన తమన్, ప్రస్తుతం 'అఖండ 2: తాండవం', ప్రభాస్ 'ది రాజా సాబ్' వంటి భారీ ప్రాజెక్టులకి పనిచేస్తున్నారు. '

# ద ప్యారడైజ్ ఇంటర్నేషనల్ మూవీ

## బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ ప్రకటన




న్యాచురల్ స్టార్ నాని 'ది ప్యారడైజ్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దసరా హిట్ తర్వాత మళ్లీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో జతకట్టిన నాని ఈసారి భారీ స్థాయి ప్రాజెక్ట్ చేయనున్నాడు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్‌లో నిర్మితమవుతున్న ఈ సినిమా 1980ల నాటి బ్యాక్‌డ్రాప్‌లో సాగనుందని సమాచారం. ఇందులో కాగా ఇప్పటికే విడుదలైన లుక్స్ లో.. నాని ఈ మూవీలో ఓ కొత్త తరహా మాస్ రోల్‌లో కన్పించనున్నాడు అని స్పష్టంగా అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ విలన్‌గా నటిస్తున్నారు. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి ఆయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ది ప్యారడైజ్ ఒక ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మూవీ అవుతుంది. తెలుగు సినిమాను గ్లోబల్ లెవెల్‌కి తీసుకెళ్లే స్కోప్ ఈ ప్రాజెక్ట్‌కి ఉందని రాఘవ్ అన్నారు. అంతేకాదు, తన పాత్రకు న్యాయం చేయడానికి తెలుగు నేర్చుకుంటూ, సొంతంగా డబ్బింగ్ చెప్పేందుకు కూడా సిద్ధమవుతున్నట్టు తెలిపారు. ఆయన డెడికేషన్ చూసి ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్నారు. మరోవైపు నాని-శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌కి దసరా తర్వాత మరోసారి బ్లాక్‌బస్టర్ హిట్టు ఖాయమని సినీ వర్గాలు చెబుతున్నాయి. అయితే 'ది ప్యారడైజ్'లో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారు అన్నది ఇంకా క్లారిటీ రాలేదు.

# మహానటిలో ఏఎన్నార్ పాత్ర నా అదృష్టం

## నటుడు నాగచైతన్య వెల్లడి




'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్‌ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.